క్లుప్తంగా

నేడు విద్యా సంస్థల బంద్

అచ్చంపేట: ఈనెల12న నిర్వహించే విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయాలని డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

పెంట్లవెల్లి: ఈ నెల 12న ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేపట్టే విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి తరుణ్ కోరారు.

కేదారేశ్వరాలయంలో ..

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని కేదారేశ్వరాలయంలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి మండల పూజలు నిర్వహిస్తునట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హోమంతో పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల వక్రీకకరణ తగదు

లింగాల: టీపీసీసీ అధ్యక్షులు రేవంతరెడ్డి వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ నాయకులు వక్రీకరిస్తున్నారని మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రాథోడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడారు. అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయం చేయాలని చేస్తూ చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

అభయాంజనేయ స్వామికి పూజలు

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్టలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ 41 రోజు పూర్తి చేసుకున్న మంగళవారం హోమం, ఆకుపూజ, గణపతిపూజ వంటి కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం చేశారు. ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాంభూపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సర్పంచ్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించొద్దు

కొల్లాపూర్: పట్టణంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించడం తగదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం వారు ఆర్డీఓ హనుమనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రంగినేని జగదీశ్వరుడు, రాముయాదవ్, పరశురాంనాయుడు, కాంతారావు, చంద్రశేఖర్‌యాదవ్, మిద్దె శాంతయ్య, జహంగీర్, కిరణ్‌కుమార్, నాగయ్య తదితరులున్నారు.

ఎస్‌ఐగా రాములు

బిజినేపల్లి: మండలానికి ఎస్‌ఐగా రాములును నియమిస్తూ ఎస్పీ మనోహర్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం విధుల్లో చేరుతారని అధికారులు తెలిపారు.

రైతుల వివరాలు సేకరణ

చారకొండ: మండలంలోని డిండి లిఫ్టుఇరిగేషన్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతుల వివరాలను ఆర్‌ఐ నభి సేకరించి నమోదు చేశారు. మంగళవారం బాధిత రైతుల పొలాలను పరిశీలించారు. రెండు రోజుల వరకు రైతులు వివరాలు తెలపాలని పేర్కొన్నారు. వారి వెంట వీఆర్‌ఏ ఉన్నారు.

కల్లు గీతా కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

చారకొండ: ఇటీవల కల్లు గీతా కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పల్లె రవి కుమార్ గౌడ్, బీసీ కమిషన్ సభ్యుడు కిశోర్ గౌడ్‌లను మంగళవారం హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్‌లో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో సత్యానారాయణ, నాయకులు రాజు,లాలు ఉన్నారు.

శిథిలావస్థలో పాఠశాల

కల్వకుర్తిరూరల్: మండలంలోని సుద్దకల్ గ్రామంలో 30 సంవత్సరాల కిందట నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. 30 సంవత్సరాల కిందట పాఠశాలను నిర్మించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు పాఠశాల దుస్థితిని గ్రామస్తులు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పాఠశాల భవనాలను కూలిచ్చేసి నూతన భవనం నిర్మించేందుకు అంచనాలు సిద్ధం చేయాలని పంచాయితీ రాజ్‌శాఖ డీఈ దుర్గా ప్రసాద్‌ను ఆదేశించారు.

బైక్‌ను ఢీకొన్న కారు

బిజినేపల్లి: మండల కేంద్రం నుంచి పాలెం మార్గంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ఎదుట ద్విచక్ర వాహనదారుడిని కారు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి బిజినేపల్లి నుంచి పాలెం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడిని ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న ఉన్న వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. పెట్రోల్ పంప్‌లో నిలిచి ఉన్న డీసీఎం వాహనాన్ని కూడా ఢీకొట్టింది. విషయమై ఇన్‌చార్జ్ ఎస్‌ఐ సద్దాహుస్సేన్ వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

16న విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ సభ

అచ్చంపేట: జిల్లా కేంద్రంలో ఈనెల16న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఆత్మగౌరవ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆసంఘం నాయకులు లక్ష్మణాచారి, ఆకునూరి శ్రీనివాసాచారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయిగార్డెన్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

జనాభా పెరుగుదలతో పేదరికం


తెలకపల్లి ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్

తెలకపల్లి: జనాభా పెరుగుదలతో పేదరిక సమస్య తలెత్తుతుందని, దేశ ప్రగతికి అవరోధం కలుగుతుందని డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్ అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంపతులు కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి దేశ ప్రగతికి పాటుపడాలన్నారు. వైద్యాధికారిని సంధ్యారెడ్డి, డాక్టర్ భానుప్రకాశ్, హెచ్‌ఈఓ ఫసియొద్దీన్, పీహెచ్‌ఎస్ వజ్రమ్మ, సూపర్‌వైజర్లు వీర్‌పాల్, లక్ష్మమ్మ, హెల్త్ అసిస్టెంట్లు బాలస్వామి, రవీందర్‌రావు, ఏఎన్‌ఎంలు పుష్పలత, పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ తారాసింగ్, వైద్యాధికారులు స్వప్న, బిక్కులాల్, శివలీల, శ్రీనివాసులు, ప్రభావతి, విద్యార్థులు పాల్గొన్నారు..

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి విజయ్ కుమార్, డాక్టర్ రోహిత్, శ్రీనివాస్, సూపర్‌వైజర్ బాలాజీ, ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, లక్ష్మీనరసింహగౌడ్ పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు మంగళవారం జనాభాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ స్వరూప, సిబ్బంది ఉన్నారు.

కొల్లాపూర్: వైద్యాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ అంబేడ్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. వైద్యులు చంద్రశేఖర్, భరత్‌రావు, జయచంద్రప్రసాద్ యాదవ్, యాదగిరి బిల్లా, సంపూర్ణ, రామ్మోహన్, వెంకటేష్ తదిరులున్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలో రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. జనాభా నియంత్రణకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారి జ్యోతి కోరారు. కార్యక్రమంలో వైద్యులు సుష్మ, సౌమ్య, సూపర్‌వైజర్లు వెంకటరమణ గౌడ్, శిరీష, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. జనాభా పెరుగుదలపై కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో శివకుమార్, మహేష్, నాగేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట: మండల కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యారులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టరు తారాసింగ్, డాక్టర్ భూపాల్, అశోక్‌ప్రసాద్, శ్రీను,సుగుణబాయి,పాల్గొన్నారు.

అమ్రాబాద్: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించి జనాభా పెరుగుదలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో ..


వెల్దండలో..


పెద్దకొత్తపల్లిలో..

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ

ఉప్పునుంతల: హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీధర్‌జీ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను ఆయన తనిఖీ చేశారు. వసతి గృహం పరిసరాలను ఆయన పరిశీలించారు. క్రీడా సామగ్రి, నోట్ పుస్తకాలు, రగ్గులు విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఎంపీఓ నారాయణ, ఈజీఎస్ ఏపీఓ సుదర్శన్‌గౌడ్, వార్డెన్ రమేష్ పాల్గొన్నారు.

అమ్రాబాద్: విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి శ్రీధర్‌జీ సూచించారు. మంగళవారం పదర మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు దుప్పట్లు, యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల నిరసన


అచ్చంపేటలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు


లింగాలలో ఆందోళన నిర్వహిస్తున్న నాయకులు

అచ్చంపేట: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు రెవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం.పర్వతాలు, రాజిరెడ్డి, పాల్గొన్నారు.

బల్మూర్: రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వేనేపల్లి అరుణ, పీఏసీఎస్ చైర్మన్ నర్సయ్యయాదవ్, రైతు సమితి మండల అధ్యక్షుడు వెంకటయ్య, సర్పంచ్‌లు మనోహర్, సహదేవ్, తిరుపతి, సుల్తాన్, సురేందర్, భూషన్న, రామస్వామిగౌడ్, బుచ్చన్న, పాల్గొన్నారు.

లింగాల: టీపీసీసీ అధ్యక్షుడు రేవంతరెడ్డి వ్యాఖ్యలకు ఖండిస్తూ మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ శ్రేణులు, రైతులు ఆందోళన నిర్వహించారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా అవసరం లేదని, కేవలం 3 గంటల సరఫరా మాత్రమే అవసరమని అనడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ టౌన్ ప్రసిడెంట్ ఇర్కు ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప రథయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

బల్మూర్: ఈనెల 17న నిర్వహించే పాత పెన్షన్ సంకల్ప రథయాత్రకు సంబంధించిన పోస్టర్లను టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో జరిగే సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అధిక సంఖ్యలో తరలిరావాలని పేర్కొన్నారు.


పోస్టర్లు విడుదల చేస్తున్న టీఎస్‌సీపీఎస్ ఈయూ నాయకులు

ఇంటింటా ఇంకుడు గుంతలు


ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి

తాడూరు: మండలంలోని అల్లాపూర్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి పర్యటించారు. సెగ్రిగేషన్ షెడ్లు, ప్రభుత్వ సంస్థల్లో నిర్మించిన మరుగుదొడ్లు, ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఆమె సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ గంగామోహన్, సర్పంచ్ నిరంజన్, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, రామస్వామి పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

వెల్దండ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు చేర్చాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పోతేపల్లి, ఎంజీకాలనీ తండాలో మహజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో దువ్వాసి రామస్వామి, శ్రీనివాసచారి, పెద్దయ్య, కుబ్యానాయక్, దేస్యనాయక్, ఉన్నారు.

దళితబంధు పథకం అమలు చేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్: అర్హులైన దళితులందరికి దళితబంధు పథకాన్ని అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు వెంకటస్వామి, మారేడు శివశంకర్, సురేష్, బండి శ్రీను, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతపై అవగాహన


మాట్లాడుతున్న డీపీఎం నర్సింహ

చారకొండ: మహిళలకు, మహిళ సంఘాల సభ్యులకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని డీపీఎం నర్సింహ అన్నారు. మంగళవారం మండలంలోని ఐకేపీ కార్యాలయంలో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ సాక్షరత మిషన్ అథారిటీ ప్రోగ్రామ్‌లో భాగంగా మహిళ సఘాల ఏపీఎం, వీఓఎలు, సీసీలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండలంలోని 24 గ్రామ సంఘాలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించినట్లు డీపీఎం తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం బాలచందర్, సీసీలు, వీఓఎలు తదితరులు ఉన్నారు.

బల్మూర్: మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వయోజన విధాన శాఖ ఆధ్వర్యంలో నిరక్షరాస్యత నిర్మూలనపై వీఓఏలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం చిట్టెమ్మ, సీసీలు రూప్‌సింగ్, రాజు, లక్ష్మీకాంత్‌రావు, పద్మావతి, భాస్కర్, తధితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న వీఓఏలకు ఏపీఎం తిరుపతయ్య అక్షరాస్యతపై ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ గంగామోహన్, సీసీలు పాల్గొన్నారు.

హాస్టళ్ల సందర్శన

నాగర్‌కర్నూల్ రూరల్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ హాస్టళ్లను ఆయన సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సోమశేఖర్, మల్లికార్జున్, మధు, రాము తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్‌రెడ్డి సేవలు మరిచిపోలేం

కల్వకుర్తి: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ మాజీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి సేవలు మరిచిపోలేమని రాంరెడ్డి కంటి ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని లయన్ సేవా కేంద్రంలో భాస్కర్‌రెడ్డి సంస్మరణ సభను నిర్వహించారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు గౌడ్, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

క్లాస్‌మేట్ సేవలు ప్రశంసనీయం


విద్యార్థినిని సన్మానిస్తున్న క్లాస్‌మేట్ సభ్యులు


తెలకపల్లిలో..

తెలకపల్లి: క్లాస్‌మేట్ సేవలు ప్రశంసనీయమని ఎంఈఓ చంద్రుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పేద విద్యార్థులను చదివించేందుకు క్లాస్‌మేట్ క్లబ్ ముందుకురావడం సంతోషకరమన్నారు. ఇంజనీరింగ్ డే సందర్భంగా ఆ క్లబ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో రాజేశ్, ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, కొండయ్య, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్, శ్రీనివాసులు, కుమార్, పర్వతాలు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం సహకారం అందిస్తామని క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 12 మంది విద్యార్థులకు సన్మానించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఎంఈఓ బాసునాయక్, నర్సింహారావు, నర్సిరెడ్డి, రాజేందర్, రాధిక, శోభారాణి, రాజ్యలక్ష్మి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు.

సామాజిక తనిఖీపై గ్రామసభ

లింగాల: మండలంలోని అప్పాయపల్లిలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల అమలు గ్రామ సభను నిర్వహించారు. పంచాయతీ పరిధిలో 2021 మార్చి నుంచి 2023 మార్చి వరకు జరిగిన పనుల నివేదికలను సామాజిక తనఖీ బృందాలు చదివి వినిపించాయి. పంచాయతీలో రూ. 61 లక్షల మేరకు వివిధ పనులు జరిగినట్లు తనఖీ బృందాలు తెలిపాయి. సర్పంచ్ నీలవేణి, డీఆర్పీ నాగేందర్‌ప్రసాద్, కూలీలు పాల్గొన్నారు.


హాజరైన గ్రామస్తులు

అర్హులకు పట్టాలివ్వాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని పెద్దముద్దునూరులో 20 సంవత్సరాల కిందట గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్న పేదలకు ప్రభుత్వం పట్టాలివ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్, నాయకులు నాగశేషు, తిరుపతయ్య, రాములు, మశమ్మ, గోవిందమ్మ, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాసులు

ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాలి

వంగూరు: మండలంలోని దుందుభీ వాగునుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అడ్డుకోవాలని బీఎస్పీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొయ్యల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను నియంత్రించేందుకు హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమావేశంలో ఆంజనేయులు, జాకీర్, రామస్వామి, సురేష్ పాల్గొన్నారు.

రాజకీయాల్లో రాణించాలి

అచ్చంపేట: విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో మాల కులస్తులు రాణించాలని మాల మహనాడు అధికార ప్రతినిధి శ్రీశైలం అన్నారు. మండలంలోని హాజీపూర్‌లో నిర్వహించిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

కొల్లాపూర్ రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని దండోరా జిల్లా కార్యదర్శి పుట్టపాగ రామ్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని అంకిరావుపల్లిలో దండోరా గ్రామ కమిటీ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో దండోరా నాయకులు ఉన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

తాడూరు: మండలంలోని సిర్సవాడ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన వాస వేణుగోపాల్ రూ. 5వేలు వెచ్చించి మంగళవారం విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సైదులు, ఉపాధ్యాయులు శిల్ప, భవిష్యవాణి, ముంతాజ్ బేగం పాల్గొన్నారు.

చెంచుల ఆర్థికాభివృద్ధికి సహకారం

మన్ననూర్: చెంచుల ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తామని కోనేరు స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ ఎండీ ఇస్మాయిల్ అన్నారు. మంగళవారం అమ్రాబాద్ మండలం వటువర్లపల్లిలో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా దేశీయ నాటు కోళ్లను ఆయన పంపిణీ చేసి మాట్లాశారు. గ్రామంలోని ఒక్కో చెంచు కుటుంబానికి ఆరోగ్యవంతమైన 10 కోళ్లను 15 కుటుంబాలకు అందజేశామన్నారు. గతంలో పెరటి తోటలు, సేంద్రీయ ఎరువుల ప్రోత్సాహం, ఉచితంగా కూరగాయల విత్తనాలను పంపిణీ చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పార్వతమ్మ, ఆశ కార్యకర్త లింగమ్మ, తిరుపతయ్య, శంకరయ్య, జోకయ్య, ఈదమ్మ, లింగమ్మ, బౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.


చెంచులతో సమావేశమైన ఇస్మాయిల్

పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన



నాగర్‌కర్నూల్‌లో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం ఆరో రోజు కొనసాగింది. తాడూరులో వంటావార్పు చేసి నిరసన తెలిపారు. బిజినేపల్లి, వంగూరు, వెల్దండలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. తక్షణం 30 శాతం పీఆర్‌సీని అమలు చేసి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలకపల్లిలో ట్రాక్టర్లు నడుపుతూ, వీధిలైట్లు నిలిపివేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కుసునూరు రామకృష్ణ, సీపీఎం, సీపీఐ, సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. –సాక్షి, నెట్‌వర్క్

ఎన్టీఆర్ చౌరస్తాలో నిర్మాణాల కూల్చివేతలు

కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో 45 ఫీట్ల రోడ్డు విస్తరణలో భాగంగా మంగళవారం మున్సిపల్ అధికారులు నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించారు. సామాగ్రిని తీసుకెళ్లేందుకు రెండు రోజులు గడువు ఇవ్వాలని దుకాణదారులు కోరడంతో కూల్చివేతలు నిలిపివేశారు. మున్సిపల్ కమిషనర్ రాజయ్య, ఏఈ, విద్యాసాగర్‌రెడ్డిలు పనులను పర్యవేక్షించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

తాడూరు: మండలంలోని బలాన్‌పల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయూష్ వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్‌కుమార్ పారిశుద్ధ్యం, పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం ప్రకాశ్, ఆంజనేయులు, శివకుమార్, జ్యోతిరాణి, వజ్రలింగం తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

వెల్దండ: మండల కేంద్రంలో బీసీ వసతి గృహంలోని విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్న దుప్పట్లు, బెడ్‌షీట్లు, నోట్ పుస్తకాలను 189 మందికి మంగళవారం సర్పంచ్ భూపిరెడ్డి అందజేశారు. డైరెక్టర్ సంజీవ్‌కుమార్‌యాదవ్, జంగయ్య యాదవ్, కాడురామ్‌నాయక్, ఉన్నారు.

శనిత్రయోదశికి ప్రత్యేక ఏర్పాట్లు

బిజినేపల్లి: మండలంలోని నందివడ్డేమాన్ శనేశ్వరాలయంలో శనివారం నిర్వహించే శని త్రయోదశి పూజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.